# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 21 జూన్, 2024 | పేజీలు : 06


## కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి



మెయిన్‌లో...

# అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు పిల్లలు, విద్యార్థులందరికీ అల్బెండ జోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చందుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. అనంతరం స్కూల్ లోని తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు.

వంటగది లో మెనూ పరిశీలించి, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను చూసి, వంట చేస్తున్న వారితో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఎంత మంది విద్యార్థులు ఉన్నారో ఎస్ఓ కల్పన ను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ పరిశీలించి, దానిని శుభ్రం చేయించాలని, విద్యార్థినుల కోసం ఆట స్థలం సిద్ధం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు.

**నూతన భవనం త్వరగా పూర్తి చేయాలి**

చందుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అనంతరం పీహెచ్ సీ లోని మందుల గది, రక్త పరీక్షల గది, ఇన్వార్డ్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు, యాంటి వీనం, రేబిస్ నివారణ అందుబాటులో ఉన్నాయా? అని మెడికల్ ఆఫీసర్ సంపత్ ను అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. దవాఖానకు రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రతలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



### నిర్మల్ జిల్లా
# నూతన కలెక్టర్‌గా బాధ్యతలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లా క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జడ్జిలకు, సీనియర్ పోలీసు అధికారులతో జిల్లాఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్, తేనేటి విందు,అల్పాహారం కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జిల్లా యొక్క స్థితిగతుల గురించి,శాంతి భద్రతల గురించి,జ్యుడీషియల్ విషయాల మీద ముచ్చిటించారు.జిల్లాలో ప్రస్తుత శాంతిభద్రతల గురించి పోలీస్ ఉన్నతాధికారులను అధికారులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సమర్ధవంతంగా ఉన్నారని,రెవెన్యూశాఖ,జుడీసీయరీ కి శాఖలు సమర్ధంగా పనిచేసినప్పుడే సరైన సత్ఫలితాలు వస్తాయని అన్నారు.కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ జిల్లా ప్రశాంతంగా ఉంటేనే ఆ జిల్లా అభివృద్ధి పథంలో ఉంటుంది.అందుకోసం మేము ఎల్లప్పుడూ పోలీసు శాఖకు మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తగిన తోడ్పాటు కల్పిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలు,జి.రాధిక,జె.భవిష్య,ఆర్.అజయ్ కుమార్,నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి,పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్,గ్రామీణ సిఐ శ్రీనివాస్,సోన్ సీఐ నవీన్ కుమార్,ఖానాపూర్ సిఐ సైదా రావు,ముధోల్ సిఐ మలేష్,బైంసా రూరల్ సిఐ నైలు,బైంసా పట్టణ సీఐ రాజా రెడ్డి,డిసియర్బి సీఐ గోపీనాథ్,ఆర్ఐలు,శైలేందర్,రామ్ నిరంజన్,రామకృష్ణ,డి.పి.ఓ సూపరిండెంట్ శ్రీనివాస్,ఆర్ ఎస్ఐలు, కలెక్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని అవినీతిని నిర్మూలించండి

**ప్రజాపక్షం / నస్పూర్ :** మంచిర్యాల జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతిని అంతమొందించాలని, ఆ దిశగా చర్యలను తీసుకోవాలని స్వచ్ఛంద పౌర సేవా సంస్థ సభ్యులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను కోరారు. జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురువారం నగరంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో రియల్ ఎస్టేట్ మాఫియా పెట్రేగి పోతుందని, వారికి మున్సిపాలిటీ, పంచాయతీ, రెవెన్యూ నగరంలోని అవినీతిని నిర్మూలించండి అధికారులు సహకరిస్తూ ప్రభుత్వ భూములు కబ్జాకు కారణమవుతున్నారని తెలిపారు. పట్టణంలో ఉన్న చెరువులను కాపాడాలని, వాటి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని విన్నవించారు.ఇప్పటికే కోర్టులలో ఉన్న ప్రభుత్వ భూముల కేసుల్లో విచారణ జరుగు సందర్భంలో రెవెన్యూ అధికారులు కోర్టుకు హాజరు కావడం లేదని,



సత్వర న్యాయం కోసం అధికారులు కోర్టుకు సహకరించే విధంగా చర్యలుతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద పౌర సేవా సంస్థ అధ్యక్షులు కనకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకుడు తుల మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులు నాగేంద్రప్రసాద్, తెలంగాణ జన సమితి నాయకులు ప్రదీప్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్ జిల్లా

మానకొండూర్ • సైదాపూర్ • తిమ్మాపూర్
రామడుగు • గన్నేరువరం

PRAJAPAKSHAM OFFICE, BADDAM YELLAREDDY BHAVAN,
GANESHNAGAR, KARIMNAGAR.
Ph: 9014892208

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యాశాఖ అధికారి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్‌: జిల్లా కేంద్రంలోని స్థానిక సోఫీనగర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో నులిపురుగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ భాహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయడం వలన గ్రామీణ ప్రజలలో పరన్నా జీవులు ఆస్కారిస్ నులి పురుగులు వృద్ధి చెందుతాయని ఇవి ముఖ్యంగా 6 నుంచి 18 సంవత్సరాల పిల్లలలో ఎక్కువగా ఉంటాయని ఈ పరన్నా జీవులు శరీరంలో నివసించడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు.ముఖ్యంగా పాఠశాల ఆవరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని,భోజనం చేసిన తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచించారు.2సంవత్సరాల లోపు పిల్లలు గర్భినులు ఖాళీ కడుపుతో ఉన్న పిల్లలకు ఈ మాత్రలు ఇవ్వకూడదని డి వార్మింగ్ మాత్రలు వేసేటప్పుడు వైద్య పర్యవేక్షణలో ఉండాలని మాత్రలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు డి వార్మింగ్ మాత్రలు వేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ,వైద్యశాఖ అధికారులు సూచించారు ఇలాంటి అవగాహన కార్యక్రమాల కోసమే కేంద్ర ప్రభుత్వం చేపట్టినా ఈ కార్యక్రమం దేశం నలుమూలల తీసుకెళ్లాలన ఉద్దేశం తో డి వార్మింగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది జిల్లా విద్యశాఖ అధికారి పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



ప్రజాపక్షం/జైపూర్ : జైపూర్ మండలం లోని వివిధ గ్రామాల లోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం నాడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ ఉచితంగా వేయడం జరుగుతుందని ఐసిడిఎస్‌డిడబ్ల్యుఒ తెలియజేశారు. గురువారం ఇందారం గ్రామంలోని నాలుగవ అంగన్వాడి కేంద్రానికి ముఖ్య అతిథిగా హాజరై నులిపురుగుల నిర్మూలనకు చేపట్టవలసిన చర్యల గురించి వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలలో మందులు ఉచితంగా దొరుకుతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఒ చిన్నయ్య, డి ఎంహెచ్ఒ అనిత, ఎసిడిపిఒ ఏమసత్య, ప్రోగ్రాం ఆఫీసర్ శివ ప్రతాప్, సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్ కళ్యాణి, ఎఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా పరిషత్ పాటశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటు పలు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు భోజన అనంతరం అల్బెండజోల్ మాత్రలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆల్బర్ట్, ఎంపిఒ గంగసింగ్, ఆసుపత్రి వైద్యాధికారి అర్చీన్, ఎస్ఒ కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ ముత్తారం : మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, లక్కారం, ఖమ్మం పల్లి , ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ అమరేందర్ రావు, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీ లతోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచుల తోపాటు వైద్య సిబ్బంది తోపాటు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లలోని జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి ఆల్బెండజోల్ మాత్రలు వేసి వారికి ఆరోగ్య విద్యా బోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఒ నరసింహారెడ్డి, సూపర్వైజర్ లక్ష్మి , వీరేశం, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, నరసయ్య, ఎంఎల్ హెచ్ పీలు దీప్తి, లావణ్య, ఫార్మసిస్ట్ జగదీశ్వర్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ప్రజాపక్షం/ముత్తారం: చిన్నారుల్లో నులిపురుగుల నివారణకే ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ గీతా రాణి బాలాజీ ,డాక్టర్ అమరేందర్ రావు, అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా గురువారం ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ అమరేందర్ రావు, ఎంపీటీసీ గీతారాణి బాలాజీ, ఎంపీహెచ్ఒ నరసింహారెడ్డి, సూపర్వైజర్ వీరేశం, లక్ష్మి తో పాటు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ గీతారాణి బాలాజీలు మాట్లాడుతూ నులిపురుగులు ఉండటం పిల్లలకు కడుపు నొప్పి, వాంతులు వంటి సమస్యలు వస్తాయని అన్నారు. అలాగే వైద్యుడు అమరేందర్ రావు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలో తోపాటు ప్రతి ఇంటింటికీ మాత్రలను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది. తోపాటు ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/కుంటాల: చిన్నారులకు ప్రాణాంతకంగా మారుతున్న నులిపురుగులను సమిష్టిగా నిర్మూలించాలని పిహెచ్సి వైద్యురాలు శృతి రెడ్డి అన్నారు.గురువారం ప్రపంచ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కుంటాలలో స్థానిక విద్యార్థులచే ర్యాలీ తీశారు.నులిపురుగుల నిర్మూలనకు 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్, మిగతా వారికి 1 టాబ్లెట్ ను చిన్నారులకు వేయడం జరుగుతుందని క్రమం తప్పకుండా నులిపురుగుల నిర్మూలనకు ఈ మాత్ర వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ వి శారద,ఏఎన్ఎం సుచరిత,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం / మెట్ పల్లి : జాతీయ నలి పురుగుల నిర్మూలన కొరకు పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మున్సిపల్ కమిషనర్ మోహన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ 1 నండి 19 సంవత్సరాల నట్టల నివారణ కొరకు రక్తహీనత ఉన్న పిల్లలకు ఈ టాబ్లెట్లు ప్రతి ఒక్కరు టిఫిన్ చేసిన తర్వాత వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, జగన్నాథం, సూపర్వైజర్ శారద, ఏఎన్ఎం లాస్య, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/సిర్పూర్‌టి : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలం లోని బాలికల గురుకుల పాఠశాలలో గురువారం రోజున పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు భోజన అనంతరం అల్బెండజోల్ మాత్రలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈర్ల సత్యనారాయణ, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నవత పాల్గొన్నారు. ఎంపిపి, వైద్యులు మాట్లాడుతూ అల్బెండా జోల్ మాత్రల ద్వారా నూలి పురుగుల నివారణ ఉపయోగపడుతుందని, పిల్లల ఆరోగ్య సమస్యల నుంచి నివారించవచ్చని, విద్యార్థులకు, 19 సంవత్సరాల పిల్లల అందరికి నూలి పురుగు నివారణకు మాత్రలను వేసుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



ప్రజాపక్షం/లక్ష్మ ణచందా: మండల కేంద్రంలోని కేజీబీవీ హై స్కూల్ పిల్లలకు ఎంపీపీ అద్వాల పద్మ రమేష్ గురువారం నులిపురుగు మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ అందజేయడం జరిగింది.మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్,అధ్యాపక బృందం,ఇతర అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/శంకరపట్నం: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నులిపురుగుల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి బొజ్జ కవిత, ప్రిన్సిపాల్ మాధవి భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ఇల్లందకుంట: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని 18 గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, అంగన్‌వాడీలలో నులిపురుగుల నివారణకై 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బండెజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిహెచ్‌సి పరిధిలో 1886 మంది పిల్లలకు మాత్రలు వేసినట్లు పేర్కొన్నారు. మిగతా పిల్లలకు ఈ నెల 27న అన్ని గ్రామాలలో , పాఠశాలల్లో మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఇల్లందకుంట జడ్పిహెచ్ఎస్ స్కూల్లో డాక్టర్ తులసిదాస్ మాత్రలు వేసారు. కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, సిహెచ్‌వో వి.శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.మోహన్‌రెడ్డి, సాంబయ్య హెడ్‌మాస్టర్, ఏఎన్ఎం సునీత, స్వప్న, రేణుక, ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆధార్ సంఖ్యను ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేయాలి

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్స్మెంట్ అధికారులందరూ తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ఆధార్ సంఖ్యను ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేయాలని జిల్లా కోశాధికారి జాడి రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందే ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేసి ఉంటే వారి యొక్క ఆధార్ సంఖ్యను ఆధార్ నిజ ప్రతితో సరి చూసుకోవాలన్నారు. జూన్ మాసం జీతం బిల్లుతో పాటు ఆధార్ సంఖ్య నమోదుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను జతచేయాలని అన్నారు. ఆ సర్టిఫికెట్ నమూనా సంబంధిత ఖజానా కార్యాలయాలలో లభించునని తెలిపారు. జూన్ 25 తేదీ లోగా సంబంధిత డ్రాయింగ్ అండ్ డిస్బర్స్‌మెంట్ అధికారులు ఈ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు.

## నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడిన మహావ్యక్తి బుచ్చిలింగం

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడిన మహావ్యక్తి బుచ్చిలింగం అని తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుల్లపల్లి ఆనంద్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాగజ్ నగర్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ గుల్లపల్లి బుచ్చిలింగం ఐదవ వర్ధంతి సందర్భంగా బుచ్చిలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాగజ్ నగర్ పద్మశాలి సంఘ భవనంలో కుల సోదరులతో కలిసి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో విజయ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బుచ్చిలింగం క్రమశిక్షణతో నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడిన మహావ్యక్తి అని, ఆయన చిన్న వయసులోనే కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్‌గా పదవి చేపట్టి కాగజ్ నగర్ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎన్‌టిఆర్ అభిమానిగా మొదలుకొని కార్యకర్త నుండి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యక్రమాల కమిటీ చైర్మన్‌గా పార్టీకి అంకిత భావంతో పని చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మారాం, చల్లూరి శంకర్, మధుకర్, రామచందర్, కమల్ కిషోర్ బంగ్, మురళీధర్, పద్మశాలి సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు, మల్లయ్య, మహిళా నాయకురాలు గుల్లపల్లి లావణ్య, సౌభాగ్య లక్ష్మి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## కాకతీయ ఈ టెక్నో స్కూల్‌లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

0జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంధర్భంగా కాకతీయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సుగల ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. డాక్టర్ చందన, మెడికల్ ఆఫీసర్ ఆర్.శంకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, రత్నకుమారి, సూపర్ వైజర్ డి.రజిత, ఏఎన్ఎం , ఆశ వర్కర్స్, కాకతీయ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులున్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/బోథ్ : క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బోథ్ మండల విద్యాధికారి భూమా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 202425 విద్యా సంవత్సరానికి గాను మండల స్థాయిలో ప్రభుత్వ హైస్కూల్ బోథ్ లో ఈ నెల 24 న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ కొరకు క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఒక ఫాస్‌ఫోటో, బోనాఫైడ్, క్యాస్ట్ సర్టిఫికెట్, తీసుకొని వచ్చి పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులు 8,9 సంవత్సరాల లోపు వారై ఉండాలని అంటే 201516 సంవత్సరాల లోపు వారై ఉండాలని తెలిపారు.

# సింగరేణి డిస్పెన్సరీని పది పడకల హాస్పిటల్‌గా ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం /రామగిరి :** రామగుండం ఆర్ జి త్రీ డివి జన్లో సెంటనరీకాలనీ లో ఉన్న డిస్పెన్సరీని పది పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్మూరిశ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. గురువారం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఆయన మాట్లాడుతూ డిస్పెన్సరీలో మహిళా డాక్టర్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని వారికి ఉన్నసమస్యలు చెప్పుకోవాలంటే కనీసం మహిళా డాక్టర్ ఎంబిబిఎస్ గర్భవతులకు డిజిఓ ఉండవలసిన అవసరం ఉన్నదని కానీ సంక్షేమానికి ఎంతో ఖర్చు చేస్తున్నామని చెప్పే సింగరేణి అధికారులు కార్మిక



కుటుంబాలకు సరైన వైద్యం అందించకపోవడం బాధాకరమని కార్మిక కుటుంబాలు గోదావరిఖని లేక పెద్దపల్లి ప్రైవేట్ హాస్పిటల్ లను సందర్శించడం జరుగుతుందని కార్మికుల కష్టార్జితో సంపాదించిన డబ్బులు ప్రైవేట్ హాస్పిటల్ల పాలు అవుతుందని ఇప్పటికైనా డిస్పెన్సరీలో విసిటింగ్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని కనీస మౌలిక సదుపాయాలు హాస్పిటల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి కనీస టాయిలెట్స్ లేకపోవడం అక్కడికి వచ్చిన మహిళలకు కూడా టాయిలెట్స్ లేకపోవడం ఇబ్బంది పడుతున్నారని సింగరేణి దృష్టి సారించి ఆర్ జి త్రీ డిస్పాన్సరిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల రాము, ధీరజ్, కృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన ఇ.పి.ఆపరేటర్ల ట్రెయినీ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలు

**ప్రజాపక్షం/ రామగిరి :** ఇ.పి.ఆపరేటర్ల ట్రెయినీ (కేటగిరీ5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో రామగుండం2, 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థుల కోసం 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలు గురువారంతో ముగిసాయి. ఈ పరీక్షలలో మొత్తం 337 మంది అభ్యర్థులకు గాను 308 మంది హాజరయ్యారని ఆర్.జీ3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుదన్నారు. అలాగే ఇట్టి పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించిన కమిటీ సభ్యులను వారు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన బుర్ల శ్రీకాంత్ సహజ దంపతుల యొక్క కూతురు బుర్ల ఆధ్య రెండవ జన్మదిన వేడుకలు గురువారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తన కూతురు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్స్,బ్యాగ్స్ పంపిణీ చేశారు.అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.తన కూతురు జన్మదిన వేడుకలు ప్రభుత్వపాఠశాలలోని పిల్లలందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు శోభ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ఎంపిపి



**ప్రజాపక్షం/మంథని:** కేంద్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్లో నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపీపీ కొండ శంకర్ ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్ట ణంలోని ప్రభుత్వ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్ఎం ఎంఎస్ పరీక్షల్లో ప్రతిభచాటిన వ్యాంసాని విక్రాంత్, తేజలను ఆయన శాలువాతో సన్మానించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, హెచ్ఎం సుమలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన అందరి బాధ్యత

మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/మంథని:** ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మంథని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అల్మెండజోల్ మాత్రల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. 19సంవత్సరాల్లోపు పిల్లలకు అల్మెండజోల్ మాత్రలు వేయాలని, ప్రతి ఆరుమాసాల కోసారి ఈ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నులిపురుగుల బారిన పడ్డ చిన్నారుల్లో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయని, ముఖ్యంగా రక్తహీనత ఏర్పడుతుందన్నారు. ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగా ఈ మాత్రలు



వేయించే బాధ్యత ప్రతి తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ బాధ్యత మన అందరిదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే రవి, హెచ్ సుమలత, మెడికల్ ఆఫీసర్ స్రుజన్, సీహెచ్ఓ సంపూర్ణదేవి, హెచ్ఈఓ ఉమాదేవి, ఆశావర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ ఎస్.ఎఫ్.ఎస్ కన్వీనర్ శివ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో దోపిడీలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని,అలాగే రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.ఫీజుల నియంత్రణ చట్టం వెంటనే అమలు చేసి ప్రైవేటు,కార్పొరేట్,ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షల రూపాయలలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని,నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ గుర్తింపు,నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,వెంటనే డి.ఈ.ఓ,యం.ఈ.ఓ అధికారులను



నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంలో జరుగుతున్నఅవకతవకల పైన విచారణ జరిపి,నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకొని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మెగా డీఎస్సీ ద్వారా 24 వెలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్,స్కావెంజర్లను నియమించాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.ఎఫ్.ఎస్ కన్వీనర్ దుర్గ ప్రసాద్,సన్ని, దినేష్, మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు

**ప్రజాపక్షం/ముత్తారం:** ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వర్షాకాలం సీజన్ లో టాటా మ్యాజిక్ డ్రైవర్లు, ఓనర్లు అందరూ కలిసి దారి మైసమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు. అందులో భాగంగా యూనియన్ నాయకులు అందరూ కలిసి దారి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామ శివారులో గల మైసమ్మ ఆలయం వద్ద శ్రీ రామాంజనేయ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. శ్రీ రామాంజనేయ టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడిగా తాడూరి రమేష్, ఉపాధ్యక్షుడిగా తాత తిరుపతి, క్యాషియర్ గా వీరగోని అంజి గౌడ్ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.నూతనంగా ఎన్నుకోబడిన శ్రీ రామాంజనేయ టాటా మ్యాజిక్ యూనియన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ ఆలయంలో తమ వాహనాలకు ఎలాంటి రోడ్డు



ప్రమాదాలు జరగకుండా ఉండాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## హైందవ ధర్మ రక్షణకు కృషి

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ చౌక్ లో హిందూ సామ్రాజ్య దినోత్సవని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాజీ చౌక్ లో గల ఛత్రపతి మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు.ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం జరుపుకుంటున్నారని హిందూ సామ్రాజ్యంలో అగ్రగన్యుడి గా పేరుగాంచిన వీరుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రొసిడింగ్ కాపీ అందజేత



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని పెంచికల్ పాడ్ గ్రామంలో శివాలయంలో రేకులషెడ్డు కొరకు 2 లక్షలు,పెంచికల్ పాడ్ నుండి తిమ్మాపూర్ రోడ్డు మరమ్మత్తులకు 2లక్షల రూపాయలను జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన ప్రొసీడింగ్ కాఫీని గురు వారం జడ్పీటీసీ కొత్తపెల్లి గంగామణి బుచ్చన్న ఆధ్వర్యంలో గ్రామస్థులకు అందజేయడం జరిగింది.వారు ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,జడ్పీ చైర్మన్ విజయలక్ష్మి, రాంకిషన్ రెడ్డి, కుంటాల మండలం జడ్పీటిసి కొత్తపల్లి గంగామణి బుచ్చన్న గారికి గ్రామ స్తులు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి నులిపురుగుల నివారణ కీలకం



- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** చిన్నారుల ఆరోగ్యానికి నోలి పురుగుల నివారణ కీలకమని నట్టల నివారణకు 02 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు కు ప్రతి ఒక్కరికి ఆల్బండోజ్ (నులిపురుగులు) మాత్రలు తప్పనిసరిగా వేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాయమల్లు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత పోషకాల ఆకలి మందగించడం, కడుపునొప్పి,వికారం వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటికి నివారణగా వైద్యులు సూచన మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కట్ల వేణుమాధవ్,వైద్య సిబ్బం ది డాక్టర్లు సింధుజ, శ్రీజ,ఉదయ,జూనియర్ కళాశాల లెక్చరర్లు రత్నాకర్, మెహరాజ్, ఏఎన్ఎంలు, శారద,రమ సరస్వతి ఆశ వర్కర్లు కళాశాల సిబ్బంది విద్యార్థులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పోలీస్‌వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ఎమ్మెల్యే కుటుంబం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి మాయని మచ్చగా
ఎస్ఐ వ్యవహారం
ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్
పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/మంథని:** నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయాంలో పోలీస్ వ్యవస్థను మంథని ఎమ్మెల్యే కుటుంబం భ్రష్టు పట్టిస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహాలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఓ మహిళా కానిస్టేబుల్‌పై ఎస్ఐ అఘాయిత్యానికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అవినీతి అక్రమాలు అరాచకాలు చేసే పోలీసులను ఇక్కడ పాలకులు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆనాడు మంత్రి తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉమ్మడి కరీంనగర్ ఎస్పీ తన మాట వినలేదని ట్రాన్స్‌ఫర్ చేయించారన్నారు. నాటి నుంచి నేటి వరకు మంథని ఎమ్మెల్యే కుటుంబ కనుసన్నల్లోనే పోలీస్ వ్యవస్థ నడుస్తోందని ఆయన ఆరోపించారు. తమకు నచ్చిన వారికే ఇక్కడ పోస్టింగ్‌లు ఇస్తూ నచ్చని వారిని బదిలీ చేయిస్తున్నారని, అంతేకాకుండా ఇక్కడ పోస్టింగ్‌కు మంత్రి సోదరుడు ముడుపులు తీసుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ఎస్ఐ వద్ద ముడుపులు తీసుకుని పోస్టింగ్ ఇచ్చారని, ఈ క్రమంలో తాను మంత్రి మనిషినంటూ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో ప్రస్తావించే వారని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా మంథనిలోని మంత్రి నివాసంలో ఓ కార్యకర్త పుట్టిన రోజు వేడుకల్లో మంత్రి సోదరుడు హాజరైతే అక్కడ సదరు ఎస్ఐ ఉన్నాడని, ఎస్ఐ మంత్రి సోదరుడితో ఉండాల్సిన అవసరం ఏంటని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా గతంలో పని చేసిన వారికి మళ్లీ ఇక్కడనే పోస్టింగ్‌లు ఇస్తున్నారని, గతంలో ఇక్కడ పని చేసిన సీఐని ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారని, ఇదే అందుకు నిదర్శనమన్నారు. నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్‌లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయని, ఇటీవల కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ జెడ్పీటీసీ భర్త నృత్యాలు చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని పని చేసే పోలీసులను ప్రోత్సహిస్తూ తనపై కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే కాళేశ్వర క్షేత్రం ప్రసిద్ధి గాంచిందని, ఇక్కడికి ఎంతోమంది వచ్చి పోతుంటారని, అలాంటి ప్రఖ్యాతిని సదరు ఎస్ఐ మంట కలిపారని, కాళేశ్వర క్షేత్రానికే మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, నాయకులు సెగ్గెం రాజేష్, రాజుగౌడ్, గర్రెపల్లి సత్యం, కాయితి సమ్మయ్య, పెగడ శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, గొబ్బూరి వంశీ, కాపురబోయిన బాస్కర్, సుల్తాన్ ఆసిఫ్‌ఖాన్, ఇర్ఫాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయండి

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్, రోడ్డు వెడల్పు పనులు అర్ధాంతరంగా నిలిపి వేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి ప్రమాదాలు నివారించాలని బిఆర్ఎస్ టౌన్ జనరల్ సెక్రటరీ పెద్దెల్లి అనిల్ గురువారం చొప్పదండి మున్సిపల్ కమిషనర్ పి.నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. అనిల్ మాట్లాడుతూ డివైడర్ ప్రారంభంలో ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో డివైడర్ వల్ల రోడ్డు ఇరుకుగుగా గుంతలమయంలో మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం రోడ్డు విస్తీర్ణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని వారు కోరారు. కార్యక్రమంలో కడారి రాజలింగు, ఎం.మహేష్, కె.సాగర్, హరీష్ తదితరులున్నారు.



# ఆల్బెండజోల్ మందులు తప్పనిసరి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ మందులు వేయించి, వారికి నులి పురుగుల నుండి రక్షణ పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు ) లో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డితో కలిసి పాల్గొని మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాలలో చదివే విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందించారు. మాట్లాడుతూ నులి పురుగులు మన శరీరంలో ఉండటం వల్ల మనం తీసుకునే ఆహారంలో పోష కాలను గ్రహిస్తాయని, దీని వల్ల అనీమియా, రక్తస్రావం, ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతాయని, వీటి నివారణకు తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు తీసుకోవాలని,ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని, ఏజ్ గ్రూప్ వారిగా నిర్దేశిత మందుల డోస్ ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని,జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 2,27,251 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, నులి పురుగుల నివారణ కోసం జిల్లాలో బఫర్ స్టాక్ తో కలిపి మొత్తం 2,49,976 ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు నులి పురుగుల నివారణ మాత్రలు తీసుకొని విద్యార్థులకు జూన్ 27న మరో మారు పంపిణీ చేయడం జరుగుతుందని, పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది ఎనీమియా, తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. అనంతరం దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులను తీసుకోవాలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మేరాజ్ మహ్మద్, ఎం ఈ ఓ సురేందర్, పాఠశాల హెడ్మాస్టర్ టి.అరుణ, మెడికల్ ఆఫీసర్ పిహెచ్ సి రాఘవపూర్ డాక్టర్ మమత, ఎమ్ ఎల్ హెచ్ పి పెద్దపల్లి డాక్టర్ కీర్తన, ఏఎన్ఎం పి.సునీత, ఆశ వర్కర్ ఎ.జ్యోతి, సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు మాకు వద్దు

## మానేరు నీళ్లే కావాలి

అధికారులతో గ్రామస్తుల ఏక తీర్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** దుర్వాసనతో వచ్చే మిషన్ భగీరథ నీళ్లు మాకు వద్దు అని మానేరు నీళ్లే తమకు కావాలని గ్రామస్తులు అధికారులకు ముక్తకంఠంతో తెలిపారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో మిషన్ భగీరథ త్రాగునీరుపై వస్తున్న ఆరోపణపై గ్రామస్తులతో మిషన్ భగీరథ ఎంపీడీవో లలిత,డిఈ రాజ్ కుమార్, ఏఈ ప్రణవ్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ వంశీతో పాటు వివిధ శాఖల అధికారులు ప్రత్యేక మావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ త్రాగునీరుపై ప్రజల నుండి వస్తున్న ఆరోపణలపై అధికారులు స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీళ్లు దుర్వాసనతో రావడం జరుగుతుందని ఆ నీళ్లను తాగి అనారోగ్యానికి గురి కమ్మంటారా? అని అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. తమకు మానేరు వాగు నుండి వచ్చే స్వచ్ఛమైన మానేరు నీళ్లే కావాలని అధికారులకు కరాకండిగా గ్రామస్తులు తెలిపారు. అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ద్వారానే త్రాగునీరు అందించాలని ఉందని, మిషన్ భగీరథ త్రాగునీరులో ఎలాంటి లోపాలు ఉన్న సరి చేయడం జరుగుతుందని దీనికి ప్రజలు ఎవ్వరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామస్తుల ముందే మిషన్ భగీరథ నీరు తోపాటు మానేరు వాటర్, బోర్ వాటర్ ఇతర వాటర్ ను గ్రామస్తుల ముందే అధికారులతో పరిశోధన చేశారు. డి ఈ రాజ్ కుమార్, ఎంపీడీవో లలిత ప్రజలకు సూచించారు. అయినప్పటికీ మాకు మానేరు నీళ్లే కావాలంటూ గ్రామస్తులు అందరూ అధికారులకు విన్నవించారు. అయితే గ్రామస్తులు మానేరు నీళ్లు కావాలంటే విద్యుత్ బిల్లులు గ్రామపంచాయతీ ద్వారా బిల్లులు ఇవ్వడానికి వీలు లేదని అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు వద్దని గ్రామస్తుల ఏక నిర్ణయ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్ రావు, ఎంపీఓ వేణుమాధవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ,గ్రామపంచాయతీ సిబ్బంది, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నముల్కనూరు పాలకేంద్రం అధ్యక్షుడిగా కయ్యం సుధాకర్ ఎన్నిక



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురు మా మిడి మండలం చిన్న ముల్క నూరు గ్రామ కరీంనగర్ డెయి రీ అధ్యక్షుడిగా కయ్యం సుధాకర్ గురువారం ఎన్నికయ్యా రు. డెయిరీ రూట్ సూపర్ వైజర్ అప్పల మల్లయ్య ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కయ్యం సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అందరి సహకా రంతో పాల కేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పైడిపల్లి సతీష్, పందిపెల్లి శ్రీని వాస్, జెట్టి తిరుపతి, మకుటం శ్రీనివాస్, బూస బాలయ్య, పైడిపల్లి లక్ష్మి , కయ్యం రవి, పైడిపల్లి మల్లయ్య, ముప్పిడి మధు సూధన్ రెడ్డి, సెక్ర టరీగా జెట్టి రాజు, పాల ఉత్పత్తిదారులు, సభ్యులు పాల్గొన్నారు.

## బంజెరుపల్లి పాలకేంద్రం అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్ ఎన్నిక



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుం దర గిరి గ్రామ పరిధిలోని బంజె రుపల్లె కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్ మరోసారి ఎన్నిక య్యా రు. రూట్ సూపర్‌వైజర్ అప్పల మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం కమిటీని ఎన్నుకున్నారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని పేర్కొన్నారు. డైరెక్టర్లు గంధం బక్కయ్య, గంధం అశోక్, గంధం రమేష్, గంధం అశోక్, గంధం శ్రీనివాస్, గంధం చంద్రయ్య, తాడం రాజయ్య, రాజు, జనార్ధన్‌లు పాల్గొన్నారు.

## మేయర్ సునీల్..ఒళ్లు దగ్గర పెట్టుకో

డిసిసి అధికార ప్రతినిధి దాసరి
ప్రవీణ్ కుమార్ నేత



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాకు మంత్రి కాదని.. తెలంగాణ రాష్ట్రానికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారని, రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా రాష్ట్రంలో ఎక్కడైనా ఏ విధమైన సమీక్ష సమావేశాలు తీసుకునే అర్హత ఉందని డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత తెలిపారు. కరీం నగర్ మేయర్ సునీల్‌రావుకు తెలియకపోతే తెలుసుకోవాలని, కరీంనగర్‌లో పుట్టి పెరిగిన పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్ల మెంటు సభ్యుడిగా గతంలో ప్రాతినిధ్యం వహించారన్నారు. నగర పాలక సంస్థలో జరుతున్న అవినీతి అక్రమాలపై బిఆర్ ఎస్ పార్టీ కార్పోరేటర్లు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా అభివృద్ధిపై దృష్టిసారించాలని మంత్రి సూచించారన్నారు. పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. పొ న్నంపై అవాకులు చెవాకులు మాట్లాడితే చూ స్తూ ఊరుకోమ న్నారు. సునీ ల్‌రావు రాజకీయంగా ఎదగడానికి పొన్నం ప్రభాకర్ దోహద పడ్డారని, అలాంటివ్యక్తినివిమర్శిస్తే పుట్టగతులుండవని హెచ్చరించారు.

## ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ కేంద్రంలోని ఇప్పనపల్లి హరికిషన్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విధ్యార్థి డి.శ్రీరుతిక్ జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యులు రాజిరెడ్డి తెలిపారు. ఈ విధ్యార్థికి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12వేల ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ విద్యార్థికి మ్యాథ్స్, మెంటల్ ఎబిలిటీలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు కె.సమతను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. రుతిక్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం విధ్యార్థులు అభినందించారు.

# బేడబుడగ జంగాలపై జరిగిన దాడిపై కేంద్ర మంత్రి 'బండి' స్పందించాలి

### బాధితులకు రక్షణ కల్పించాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్




**ప్రజాపక్షం/కరీంనగర్ :** బేడబుడగ జంగాలపై జరిగిన దాడిపట్ల కేంద్ర హోం సహాయ మంత్రి స్పందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ కోరారు. రామడుగు మండలంలో గోపాలరావుపేట గ్రామంలో బేడ బుడగ జంగాల కుటుంబాలపై వంద మంది గౌడ కులస్తులు మూకుమ్మడిగా దాడికి పాల్పడితే స్థానిక పోలీసులు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. వందకు ఫోన్ చేసినా బాధితులకు న్యాయం జరగలేదని, బాధితుడు తన కుటుంబ సభ్యులతో ప్రతిఘటించడం వలన తనకు తాను రక్షించుకున్నాడన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు పౌర హక్కుల పరిరక్షణ చట్టం రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలులో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం మూలంగా నేటికీ సమాజంలో అగ్రకుల తత్వం గల వ్యక్తులు బలహీన వర్గాల ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. గోపాల్‌రావుపేట గ్రామంలో నిత్యం బేడబుడగ జంగాలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. ఇదంతా గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులే చేస్తుండగా వారిపై పిడియాక్టు నమోదు చేయాలని పోలీసు యంత్రాంగాన్ని కోరారు. బాధితులకు నిందితుల నుంచి ప్రాణహాని ఉందని, కావున రక్షణ కల్పించాలని కోరారు. నిందితులందరినీ రిమాండ్ చేయాలని కోరారు. బాధితులకు న్యాయం జరగకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో కెవిపిఎస్ నగర కార్యదర్శి గాజుల కనకరాజు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కండె రాజు, దాసరి కనకేష్, కళ్లెం సాయి, అనిల్, నర్సింహులు, మిర్యాల కృష్ణ మూర్తి, కిన్నెర అంజి, తూర్పాటి రఘు, కళ్లెం సాయిబాబు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

### * శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్‌రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలపై అపోహలు వద్దు..

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్.

**ప్రజాపక్షం / ధర్మపురి :** అల్బెండజోల్ మాత్రల వల్ల దుష్ప్రభావాలు ఉండవని, ఎలాంటి అపోహలు పెట్టుకోరాదని జగిత్యాల జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ధర్మపురి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి డిప్యూటీ డిఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత చాలా వరకు వ్యాధులు సోకకుండా అరికట్టడం సాధ్యమన్నారు. బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయరాదన్నారు. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పండ్లను, కూరగాయలను శుభ్రమైన నీటితో కడిగి వాడాలన్నారు. శుభ్రమైన నీటిని తాగాలని, గోర్లను చిన్నవిగా శుభ్రం గా ఉంచుకోవాలని సూచించారు. ధర్మపురి ఎం పిపి చిట్టిబాబు, జెడ్పిటిసి అరుణ, మున్సిపల్ కౌన్సిలర్లు వేముల నాగరాణి, గరిగె అరుణ, ము న్సిపల్ కమిషనర్ బాలె గంగాధర్, నాయకులు అనంతుల లక్ష్మ ణ్, నేరెళ్ల ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డా. అవంతి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షకులు శ్రీధర్, సిహెచ్‌వో శ్రీనివాస్, హెచ్‌ఈవో సతీష్, ఎం.ఎల్. హెచ్.పి మామిడి వినయ్, కొలిచాల శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆశా, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను కాపాడిన జాలరికి టిఎన్జీవోల సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఎల్ఎండి కెనాల్‌లో తన పిల్లలను కాపాడబోయి తండ్రి చనిపోయిన ఘటనలో ఆ ఇద్దరు పిల్లలను రక్షించిన జాలరి శంకర్‌కు టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఆసిఫాబాద్ జిల్లాలోని పే అండ్ అకౌంట్ ఆఫీసులో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బంగారు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో ఎల్ఎండి కెనాల్‌కు విహార యాత్రకు వెళ్లారు. ఆ సమయంలో వారి పిల్లలు కెనాల్ వద్ద ఫోటోలు దిగే క్రమంలో కాలు జారి నీటిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు తండ్రి నీటిలో దూకడంతో ఆయన మృతి చెందారు. ఆర్థనాదాలు విన్న శంకర్ అరకిలోమీటర్ నుంచి ఆ పిల్లల చేతులను చూసి వచ్చి కెనాల్‌లో దూకి పిల్లలిద్దరినీ తెప్ప మీదకు లాగి కాపాడడం జరిగింది. అయితే తండ్రిని పసిగట్టలేకపోయారు. నీటిలో మునిగి మృతి చెందారని పోలీసులు నిర్ధారించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రెండు నిండు ప్రాణాలను కాపాడిన తాను అదే దుర్ఘటనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి అయిన తన తండ్రి కొముర‌య్యను కాపాడలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సంధర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో వింత సంఘటన, దుర్ఘటన సంభవిస్తే సెల్‌ఫోన్లలో వీడియోలను రికార్డు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న ఈ తరుణంలో మానవతా విలువలతో శంకర్ చేసిన సాహసం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఇలాంటి వ్యక్తులే సమాజానికి ఉపయోగమన్నారు. నాయకులు రాగి శ్రీనివాస్, సిహెచ్ జోయల్, హర్మీందర్‌సింగ్, మారుపాక రాజేశ్, పోలు కిషన్, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, రాజేశ్వర్‌రావు, వెలిచాల సుమంత్‌రావు, నేరెళ్ల కిషన్, కోట రామస్వామి, నరసింహారెడ్డి, జోయల్ తిలక్, పవన్, ముని బాబు, కృష్ణమోహన్, ఉమాదేవి, అనిత, సచిత్ ,చిరంజీవి తదితరులున్నారు.

## అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో జాతీయ శరణార్థుల దినోత్సవం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్‌లోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో జాతీయ శరణార్థుల దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమాశేశానికి ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో శరణార్థులు నిర్లక్ష్యానికి గురయ్యారని, వారి పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడం చాలా విచారకరమన్నారు. ప్రతి ఒక్కరు శరణార్థులకు ఆపన్నహస్తం అందించి సేవలో ముందంజలో ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు తీరిక లేకుండా పలు కార్యకలాపాలలో పాల్గొనడంతో శరణార్థులకు ఎటువంటి వసతులు దొరకడం లేదని చెప్పారు. ఐక్యరాజ్యసమితి వారు సైతం శరణార్థులకు తగు గుర్తింపునివ్వడం ద్వారా వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. విధ్యార్థులకు సమాజంలో పలు సమస్యలను ఎదుర్కొంటున్న , నిర్లక్ష్యానికి గురైన శరణార్థుల గురించి తెలియజేయడానికై పలు కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు. నేడు ప్రపంచంలోని యువత వివిధ అసాంఘీక కార్యకలాపాలకు బానిసలవుతూ కనీసంగా మాట్లాడలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. శరణార్దుల సమస్యల పరిష్కారానికై ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఆదర్శంగా జీవనాన్ని కొనసాగించి ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# పంట వేసిన ప్రతి రైతుకు రుణం ఇవ్వాలి

### షరతులు లేకుండా రెండు లక్షల రైతు రుణమాపీ వెంటనే చేయాలి

### ఏఐకెఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పైడిపల్లి రాజు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పంట పండించే ప్రతి రైతుకు ఎస్ఎల్‌బిసి ఆదేశాల ప్రకారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలు గడిచినా రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు, ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. స్టేట్ లెవెల్ బ్యాంకర్స కమిటీ (ఎస్ఎల్‌బిసి) ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. బహుళ జాతి కంపెనీలకు కార్పోరేట్ సంస్థలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్న బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నాయన్నారు.

## కేంద్ర మంత్రి బండిసంజయ్‌ను కలిసిన మేయర్ సునీల్‌రావు

### నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకారమందించాలని విన్నపం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పోరేటర్‌గా పనిచేసి రెండు సార్లు ఎంపిగా ఎన్నికై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవిలో మొదటి సారి నగరానికి వచ్చిన బండి సంజయ్‌కుమార్‌ను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం నగరంలోని మహాశక్తి దేవాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కేంద్ర కేబినెట్‌లో హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సంధర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో నగరపాలక సంస్థకు చెందిన స్మార్ట్ సిటీతో పాటు ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు. మహాశక్తి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో సహచర కార్పోరేటర్‌గా పనిచేసి రెండు సార్లు కరీంనగర్ ఎంపిగా ఎన్నికై కేంద్ర కేబినెట్‌లో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావడం నగర ప్రజలకు గర్వకారణమన్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకుని మొదటిసారిగా కరీంనగర్ నగరానికి వచ్చిన బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని స్మార్ట్ సిటీతో పాటు నగరపాలక సంస్థ ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామని తెలిపారు. నగరాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జితేందర్, బండ సుమ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసిఆర్ఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసి బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుచరితను కలిసి విన్నవించారు. రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి చీల లక్ష్మారెడ్డిలు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు, మోడల్ స్కూల్ పిల్లలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలని కోరగా ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించారు. హుస్నాబాద్ నుంచి చిగురుమామిడి, చిన్నముల్కనూరు, ఇందుర్తి మీదుగా హైదరాబాద్ వరకు, హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వయా పీచుపల్లి, మోడల్ స్కూల్ బస్ గాగిరెడ్డి పల్లి నుంచి లంబాడి పల్లె మీదుగా, హుస్నాబాద్ నుంచి సుందరగిరి, ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ, ముల్కనూరు మీదుగా కరీంనగర్, కరీంనగర్ నుంచి కోహెడ వెళ్లే బస్ రామంచ మీదుగా పునరుద్దరించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు రూట్లలో తక్షణమే బస్ సర్వీస్ కల్పిస్తామని, కొత్తబస్సులు రాగానే మిగతా రూట్లలో సౌకర్యం కల్పిస్తామన్నారు.

## కరీంనగర్ ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ ఆర్టీసీ వన్‌టౌన్‌లో డిపో మేనేజర్ పనిచేస్తున్న ఎల్.మల్లేశంను ఆర్టీసి ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. డిపో మేనేజర్ మల్లేశం అవకతవకలకు సంబంధించిన వ్యవహారంపై విచారించిన అధికారులు ఈ చర్యలు తీసుకున్నట్టుగా సమాచారం, గతంలో కామారెడ్డి డిపోలో ఉన్నప్పుడు కూడా అవతవకలు చోటు చేసుకోగా రివర్షన్ ఇచ్చి భూపాలపల్లికి బదిలీ చేశారు. ఆ తర్వాత డిపో మేనేజర్‌గా కరీంనగర్ వన్ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆర్టీసి కింది స్థాయి ఉద్యోగులపై, సిబ్బందిపై దురుసు ప్రవర్తన, ఇటీవల ఓ డ్రైవర్ వద్ద ఆర్టీసికి సంబంధించిన రూ.10వేలు తీసుకుని వాడుకున్నట్లు సమాచారం. ఆయన పర్సనల్ పని నిమిత్తం స్పెషల్ బస్సు వేసుకుని ప్రయాణించినట్లు సమాచారం. ఇలా పలు ఆరోపణలపై మల్లేశంను సస్పెండ్ చేసినట్లు సమాచారం.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/బోథ్ :** సొనాల గ్రామ మహర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా భీం రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి మునేశ్వర్ సోమన్న, ఉపాధ్యక్షులుగా వీరేకర్ వినిత్, కోశాధికారిగా పాముల సునీల్, కార్యదర్శిగా అమృత్ రావు పాటిల్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా వీరేకర్ యశ్వంత్ రావు, పాటిల్ లక్ష్మణ్, భగత్ రవీందర్, నాగార్జున పాటిల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భీంరావు మాట్లాడుతూ భవిష్యత్తులో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా అందజేయబడతాయని తహసీల్దార్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22వ తేదీ శనివారం రోజున సిసిసి లోని సింగరేణి హై స్కూల్ దగ్గర లోని ఎస్‌సిఒఎ క్లబ్ లో చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై తమ వెంట ఆధార్ కార్డు, రెండు రెవెన్యూ స్టాంపులు తీసుకువచ్చి చెక్కును తీసుకోగలరని తెలిపారు.

# విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



**ప్రజా పక్షం/కాగజ్ నగర్ రూరల్ :** నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రత్యూష కాన్వెంట్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు (ఆల్బెండా జోల్) మాత్రలను కరెస్పాండెంట్ బి. రాజేంద్రప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సమస్యను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించి దేశంలోని అన్ని పాఠశాలలో చదువుకున్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేస్తుందని, ఇందులో భాగంగా కాగజ్ నగర్ లోని అన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో మోదీ దిష్టి బొమ్మ దహనం



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు గురువారం పట్టణం లోని బెల్లంపల్లి కాంట చౌరస్తా వద్ద బిఆర్ఎస్‌వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు ఈటా రాకేష్, సబ్బని అరుణ్, ప్రణీత్, అరవింద్, పాల్గొన్నారు.

## బిసి జన గణన చేసి
# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**ప్రజాపక్షం /దండేపల్లి :** బిసి జన గణన నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బిసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ డిమాండ్ చేశారు. గురువారం బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో దండేపల్లి తహసిల్దార్ సంధ్యారాణికి బిసి సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిసి ప్రజలకు డిక్లరేషన్ పేరిట తెలంగాణ రాష్ట్రంలోని బిసి ప్రజలకు కుల గణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొనడం జరిగిందని, దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తుందని, పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకొని బిసి కులగణన చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక మండల బాధ్యులు ఓడ్నాల శంకర్, నాయకులు బొలిశెట్టి లక్ష్మీ నారాయణ, స్వర్గం శంకరయ్య, కట్ట శ్రీధర్, గాలిపెల్లి వెంకటపతి, బత్తుల శ్రీనివాస్, ఎనగందుల సత్యం, చీర్ల గంగన్న, కావేటి సత్తయ్య, కాసనగట్టు శేఖర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గిస్తూ.. సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎస్ ఒటు జిఎం వి. పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన జిఎం కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏరియాలోని ఐకె 1ఎ గనిలోని గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకె1ఎ గనిలో పనిచేస్తున్న ఉద్యోగులు 2023 సంవత్సరంలో 100 మస్టర్లు, 2024 మే వరకు కనీసం 50 మస్టర్లు చేయని ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటి నుండి తప్పని సరిగా ప్రతినెల 20 మస్టర్లు చేయాలని సూచించారు. సంస్థలో ఉద్యోగం దొరకడం మీ అందరి అదృష్టమని ఉద్యోగులందరూ హాజరు శాతాన్ని పెంచుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబాలకు చాలా సదుపాయాలను అందిస్తుందని, ప్రతి ఒక్కరు దానిని దృష్టిలో ఉంచుకొని విధులకు హాజరు కావాల్సిందిగా కోరారు. గురువారం కౌన్సిలింగ్ కు 70 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి సంజీవరెడ్డి, డిజిఎంలు పి. అరవింద రావు, చిరంజీవులు, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, డివైపిఎం రాజేష్, సంక్షేమ అధికారి అజ్మీర రమేష్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు పరిష్కరించాలి



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు కరెంట్ సబ్సిడి, గ్యాస్ సబ్సిడీ కోల్పోతున్నారని ఎంపిటిసి గోవిందుల లావణ్య జలపతి అన్నారు. అనంతరం ప్రజాపాలనలోని పాత దరఖాస్తుల సమస్యలు పరిష్కరిస్తూ కొత్త దరఖాస్తులకు అవకాశం కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులను తీసుకుందని, అందులో గృహజ్యోతి, గృహలక్ష్మి పథకాలను ప్రభుత్వం అమలు చేసినప్పటికి కొందరికి గృహజ్యోతి దరఖాస్తు చేసుకున్నప్పటికి ఆన్‌లైన్‌లో చూపడం లేదని అన్నారు. గృహలక్ష్మి కి గ్యాస్ కనెక్షన్‌కు ఆధార్‌కు మ్యాచ్ కాకపోవడం లేదని, ఇట్టి విషయంపై గ్యాస్ ఏజెన్సీ వారిని సంప్రదించగా మా వద్ద అన్ని సక్రమంగానే ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా దరఖాస్తుల సవరణ ప్రక్రియను ప్రారంభించి కొత్త దరఖాస్తులను తీసుకోవాలని ఎంపిడివోను కోరారు.

# అంకితభావంతో పనిచేసిన అందరికీ అభినందనలు



**ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల ఎస్పీగా పని చేసి సూర్యాపేటకు బదిలీపై వెళ్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు పోలీసులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జగిత్యాల ఎస్పి గా విధులు నిర్వహించిన సన్ ప్రీత్ సింగ్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పికి పోలీస్ అధికారులు వినూత్నంగా రీతిలో వీడ్కోలు పలికారు. జిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ... ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హోం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన 10 నెలల పాటు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉన్నదన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎస్పీకి పోలీస్ అధికారులు గజమాలతో సత్కరించి పోలీస్ వాహనంలో ఎక్కించి అందరు పోలీసు అధికారులు వాహనాన్ని తాడుతో లాగుతూ ర్యాలీ గా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చందర్, ఉమా మహేశ్వర రావు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీ నారాయణ, రఫీక్ ఖాన్, వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్, నవీన్, ఆర్ ఐ లు జనీమియ, వేణు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**ప్రజాపక్షం / ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ద్విచక్రవాహనానికి భారివాహనం (ట్రక్కు)ఢీ కొట్టగా అదే గ్రామానికి చెందిన ఉరిడి మహేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన ప్రకారం మహేష్ బీడి పని చేస్తుంటాడు. రహాదారి పై రోడ్డుకు అవతలికి దాటుతున్న క్రమంలో కామారెడ్డి వైపు ట్రక్కు స్పీడ్‌తో వెళ్తుంది. ద్విచక్ర వాహనదారుడి వాహనం పైకి వెళ్ళడంతో తలపగిలి చితిలిపోయింది. అతడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ చేరుకుని వివరాలను సేకరించారు.ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసును విచారిస్తున్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** పదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, యోగా సాధన సమితి ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని ఇందిరాపార్క్ లో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా రాపర్తి నర్సయ్య



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం గురువారం ఏర్పాటు అయింది. అధ్యక్షులుగా రాపర్తి నర్సయ్య, కార్యదర్శిగా స్తంభంకాడి రమేష్, కోశాధికారిగా సిరిప రాజయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ 320జి మొదటి ఉప గవర్నర్ లయన్ కోదండ రాములు నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో 2016 17లో జక్కు రవీందర్ ఆధ్వర్యంలో 22 మంది సభ్యులతో ప్రారంభమైన లయన్స్ క్లబ్ ప్రస్తుతం 50 మంది సభ్యులచే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని అన్నారు. చెన్నమనేని సుధీర్, అల్లాడి ప్రవీణ్, టి. రాజేందర్, జెడిసి లయన్ డా. రామకృష్ణ, చార్టర్డ్ ప్రెసిడెంట్ లయన్ జక్కు రవీందర్, సాయిని సత్యనారాయణ, మునీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా లయన్స్ క్లబ్‌లో మరో నలుగురికి నూతన సభ్యత్వం కల్పించారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం...

**ప్రజాపక్షం / కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 23వ వార్డు ఏస్సాని గుట్ట అంగన్వాడి కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు దశలుగా ఆరు నెలలకు ఒకసారి ఒక సంవత్సరం పిల్లల నుండి 19 సంవత్సరాల వరకు ఈ మాత్రలు వెయ్యడం జరుగుతుందని ప్రతి బిడ్డకు వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం, కలుషితమైన ఆహారం, జంక్ ఫుడ్ తినడం వంటి వివిధ కారణాలవల్ల పిల్లల్లో వర్మ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందని తెలియజేయడం జరిగింది.

పిల్లల శరీరంలో రక్తహీనత బారిన పడకుండా తల్లి,దండ్రులకు అవగాహన కలిగించి పిల్లలకు మాత్రలు వేయడం జరిగింది. ఈరోజు అందుబాటులో లేని పిల్లలకి మళ్లీ 27 తేదీ గురువారం రోజున ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆరోజు తప్పనిసరిగా పిల్లలకు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రంలో మాత్రలు వేయించాలని వైద్య సిబ్బంది తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, డాక్టర్ రాధా రాణి ఆర్బిఎస్‌కే , డాక్టర్ రమ్య ఎంఎల్‌హెచ్‌పి, ఫార్మా సిస్టర్ భార్గవి, నిరోష , నాగరాణి, ఆశ నాగమణి, అంగన్వాడి టీచర్ బి.రజిత, ఆయా పర్వీన్ వార్డులో పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.